అఖిల భారతీయ క్రీడకు అబ్జర్వర్‌గా వి.సేతురామ్

ప్రజాశక్తి - క్యాంపస్: ఖేలో ఇండియా నాలుగవ ఎడిషన్‌లో భాగంగా ఈనెల 18వ తేదీ నుండి 29వ తేదీ వరకు అస్సాం రాష్ట్రంలోని గౌహతి నందు జరుగుతున్న అఖిల భారతీయ రుగ్బీ క్రీడలకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ వి.సేతురామ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ ద్వారా అబ్జర్వర్‌గా నియమితులయ్యారు. ఈ పోటీలకు ఈనెల 19 తేదీ నుండి 24వ తేదీ వరకు అబ్జర్వర్‌గా విధుల్ని నిర్వహించడం జరిగింది. విశ్వవిద్యాలయం తరఫున ఇంతటి చక్కటి రుగ్బీ క్రీడకు అబ్జర్వర్‌గా నియమితులైనటువంటి వి.సేతురామ్మి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.యస్.ఆర్ కృష్ణమూర్తి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ అభినందించారు. వి.సేతురామ్ మాట్లాడుతూ ఈ పోటీలకు అఖిల భారతీయ స్థాయిలో అబ్జర్వర్‌గా నియమింపబడడం ఆనందంగా ఉందని అన్నారు.

ఆ ఐదు స్థానాల్లో ఉత్కంఠ

- రెండో జాబితాలోనూ వారి పేర్లు ఉంటాయా..?
- టిడిపి అధినేత ఆలోచన ఏమిటో..!

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

జనసేన, టిడిపి ఉమ్మడి పొత్తులో టిడిపి పోటీ చేసే స్థానాలు తొలి జాబితా శనివారం ప్రకటించే విషయం తెలిసిందే.. చిత్తూరు జిల్లాలో ఐదుగురికి, తిరుపతి జిల్లాలో ఇద్దరికి టిడిపి అభ్యర్థి స్థానాలు ఇస్తూ ప్రకటించారు. చిత్తూరు ఐదు స్థానాల్లో చిత్తూరు టిడిపి అభ్యర్థిగా గురజాల జగన్మోహన్‌రావు, జీడి నెల్లూరు నియోజకవర్గం అభ్యర్థిగా వివిఎం.థామస్‌ను కొత్తవారిని ప్రకటించారు. కుప్పం, పలమనేరు, నగిరి నియోజకవర్గాల్లో పాత వారే పోటీ చేస్తున్నారు. ఇక తిరుపతి జిల్లాలో గూడూరు పాశం సునీల్ కుమార్ పేరును ప్రకటించారు. సూళ్లూరుపేటలో అనూహ్యంగా నిలబడ్డ విజయ్‌శ్రీని కొత్త అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తి, తిరుపతి, చంద్రగిరి, సత్యవేడు, వెంకటగిరి స్థానాలకు ప్రకటించాల్సి ఉంది. అయితే ఇప్పటికే తామే అభ్యర్థులమని శ్రీకాళహస్తిలో మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు. అలాగే వెంకటగిరిలో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ నాయుడు ప్రచారం చేస్తున్నారు. తిరుపతి టిడిపి స్థానానికి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు నరసింహ యాదవ్, ఊక విజయ్ కుమార్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, జేబీ శ్రీనివాస్‌లు పోటీలో ఉన్నారు. ఎవరిని అభ్యర్థిగా మీరు ఎన్నుకుంటారు చెప్పాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సెల్ఫోన్లో మెసేజ్ పంపి మరీ సర్వే చేశారు. అయితే తిరుపతి ఓటర్లు ఎవరికి మెజార్టీ ఇచ్చారో తెలీదు. ఇక్కడ జనసేన, టిడిపి పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కోరినట్లు తెలుస్తోంది. జనసేన కు ఈ స్థానం ఇస్తే కొణిదెల నాగబాబు, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కిరణ్ రాయల్ పోటీ పడుతున్నారు. ఈస్థానం ఎవరికి దక్కుతుందో చూడాలి మరి. అలాగే చంద్రగిరి నియోజకవర్గంలో ఇప్పటికే పులివర్తి నాని నియోజకవర్గంలో గడపగడప తిరిగేసారు. పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి కూడా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

చంద్రగిరి నుంచి టిడిపి తరపున పులివర్తి నాని, డాలర్ దివాకర్ రెడ్డి, బడి సుధా యాదవులు ముమ్మరంగా పోటీపడుతున్నారు. మొదటి జాబితాలో పేరు ప్రకటించకపోవడంతో ఈ నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తల్లో ఉత్కంఠత నెలకొంది. సత్యవేడు లోనూ ముగ్గురు తీవ్రంగా పోటీ పడుతున్నారు. వారిలో మాజీ ఎమ్మెల్యే హేమలత కూతురు డాక్టర్ హెలెన్, 2019లో పోటీ చేసి ఓడిపోయిన జెడ్డా రాజశేఖర్, వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలం ఇటీవలే ఎదురు తిరిగి టిడిపి పక్షాన చేరబోతున్నారు. వీరి ముగ్గురు టిడిపి సీటు ఆశిస్తున్నారు. పుంగనూరు నియోజకవర్గంలో టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు చల్లా రామచంద్రారెడ్డి ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు. ఇటీవల బివిఎస్‌వైపి పార్టీ స్థాపించిన రామచంద్ర యాదవ్ కూడా పొత్తులో భాగంగా టికెట్ ఆశిస్తున్నారు. పుంగనూరు నియోజకవర్గంలోని టిడిపి శ్రేణుల్లో టెన్షన్ మొదలైంది. పూతలపట్టు నియోజకవర్గంలో ప్రముఖ జర్నలిస్టు డాక్టర్ మురళి మోహన్ ఇప్పటికే ప్రచారంలో మునిగిపోయారు. ఊరు వాడఅంతా తిరిగే చేస్తున్నారు. పూతలపట్టు బహిరంగ సభలోను డాక్టర్ మురళీమోహన్‌ని ఆశీర్వదించాలని స్వయంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అయినా మొదటి జాబితాలో మురళి పేరు రాకపోవడం ఉత్కంఠ నెలకొంది.. ఏదేమైనాప్పటికీ ఈ ఐదుచోట్ల టిడిపి శ్రేణుల్లో, పార్టీ మద్దతు దారుల్లో టెన్షన్ నెలకొంది.

బాబు, పవన్ ప్లాన్.. పెద్దిరెడ్డి కి చెక్..?

- కుప్పం ప్రతీకారంతో పక్కా స్కెచ్, సీటు ఆయనకే...

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

ఏపీలో అసెంబ్లీ ఎన్నికల వేడి తారా స్థాయికి చేరింది. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైసిపి ఇప్పటికే పలు విడతల్లో వైసీపీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసి అసెంబ్లీ ఎన్నికలకు సైఅంటూ ప్రతిపక్షాలకు సవాలు చేసింది. అయితే తెలుగుదేశం, జనసేన పార్టీల తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేయడంతో శాసనసభ ఎన్నికల హీట్ ఒక్కసారిగా పెరిగింది. 2024 ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఇక కాంగ్రెస్, సీపీఎం, సీపీఐలు కూడా అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. జనసేన పార్టీతో తెలుగుదేశం పొత్తు పెట్టుకోవడంతో కథ రసవత్తరంగా మారింది. వైసిపి ఇంటికి పంపిస్తామని తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు ధీమాగా చెబుతున్నారు.

ప్రజల ఆశీస్సులు తమకు ఉన్నాయని వైసిపి నాయకులు చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో తనకుంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీకి చుక్కలు చూపించాలని నారా చంద్రబాబు నాయకుడు ప్లాన్ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత సోదరుడు, తంబళ్లపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యేపెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డిని ఎలాగైనా ఓడించాలని నారా చంద్రబాబు నాయకుడు ప్లాన్ చేశారు. తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకుడు శంకర్‌ను కాదని మరో నాయకుడికి ఎమ్మెల్యే సీటు కేటాయించడం హాట్ టాపిక్ అయ్యింది. తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే లక్ష్మిదేవమ్మతో పాటు ఆమె కుమారుడు ప్రవీణ్ కుమార్‌రెడ్డి కూడా టీడీపీ టిక్కెట్ కోసం అనేక ప్రయత్నాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ వర్గం (బీసీ) కావడం, తంబళపల్లెలో ఓ సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉండటంతో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ చివరి నిమిషంలో ఎమ్మెల్యే సీటు ఇచ్చే విషయంలో అన్ని వైపుల ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. ముళ్లును ముళ్లుతోనే తియ్యాలని, తంబళ్లపల్లెలో ఆ సామాజిక వర్గం ఓట్లు ఆ వర్గంతోనే చీలిపోయేలా చేయాలని ప్లాన్ చేసిన చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ చివరి నిమిషయంలో పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి మీద పోటీకి జయచంద్రా రెడ్డిని రంగంలోకి దింపారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో బలిజ, రెడ్డి సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. తరువాత బీసీలు, మైనారీలు, ఎస్సీ,ఎస్టీలు ఓట్లు ఉన్నాయి. రెడ్డి సామాజిక వర్గం ఓట్లు చీలిపోవడానికి, లోకల్, నాన్ లోకల్ ఫీలింగ్ వచ్చేలా దెబ్బ కొట్టాలని ప్లాన్ చేసిన చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి మీద పోటీకి జయచంద్రా రెడ్డిని రంగంలోకి దింపారు. ఇటీవల అధికారం అడ్డం పెట్టుకున్న వైసీపీ నాయకులు జయచంద్రా రెడ్డిని అనేక ఇబ్బందులకు గురిచేశారని, అధికారుల అండతో ఆయన్ను జిల్లా నుంచి బహిష్కరించాలని ప్లాన్ చేశారని పెద్ద టాక్ ఉంది. ఇదే విషయంలో స్థానికంగా జయచంద్రా రెడ్డి మీద సానుభూతి పెరిగిందని స్థానికులు అంటున్నారు. అయితే చివరి నిమిషయంలో రాజకీయ చాణుక్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పక్కా ప్లాన్ చేసి ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డిని గెలిపించుకునే అవకాశం ఉందని అంటున్నారు. అయితే 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సులభంగా విజయం సాధించిన పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అంత సులభంగా గెలిచే అవకాశం లేదని స్థానిక ఓటర్లు అంటున్నారు. తంబళ్లపల్లె నియోజక వర్గంలో భూముల లావాదేవీల విషయంలో, కాంట్రాక్టు పనులు కేటాయింపు విషయంలో, స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో వైసిపి మీద విసుగు చెందిన స్థానిక ఓటర్లు మార్పు కోరుకుంటున్నారని తెలిసింది. తంబళ్లపల్లె నియోజక వర్గంలో 25 ఏళ్ల క్రితం నుంచి బీజేపీకి గట్టి పునాదాలు ఉన్నాయి. టీడీపీ, జనసేనకు బీజేపీ ఓట్లు కలిసి వచ్చే అవకాశం ఉంది. మొత్తం మీద కుప్పంలో తనను దెబ్బకొట్టిన పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఫ్యామిలీ మీద దెబ్బ కొట్టడానికి అన్ని ఆలోచించిన చంద్రబాబు నాయకుడు మాజీ ఎమ్మెల్యే, బెంగళూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న శంకర్‌కు నచ్చచెప్పి ఈసారి తంబళ్లపల్లె ఎమ్మెల్యే సీటు జయచంద్రా రెడ్డికి ఇచ్చారని తెలిసింది. మొత్తం మీద తంబళ్లపల్లె నియోజక వర్గంలో ఈసారి అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయని ఓటర్లు అంటున్నారు.

ఆలయంపై రాజకీయం సిగ్గుచేటు

సుధీర్ తీరుమారకుంటే భంగపాటే : ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: ప్రసిద్ధిగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని బొజ్జల సుధీర్ రెడ్డి తన రాజకీయ పబ్బం కోసం వాడుకోవడం సిగ్గుచేటని ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు విమర్శించారు. సుధీర్ రెడ్డి తన తీరు మార్చుకోకుంటే రాజకీయంగా భంగపాటు తప్పదని హెచ్చరించారు. స్థానిక ఆలయ పరిపాలనా భవనంలో ఆదివారం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఊరందూరు వేదికగా బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తీశ్వరాలయంపై విమర్శలు చేయడాన్ని అంజూరు శ్రీనివాసులు ఖండించారు. సూక్ష్మ నందికి బంగారు తాపడం చేయించే క్రమంలో నంది వద్ద ఉన్న రెండు గంటలను తొలగించడం జరిగిందని తెలిపారు. అయితే బొజ్జల సుధీర్ రెడ్డి ఆ రెండు గంటలు బంగారవనీ, వాటిని కోట్ల రూపాయలకు అమ్ముకున్నట్లు ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆ రెండు గంటలు కంచువనీ, ఒక్కోటి కనీసం రూ.200లు అయినా ధర పలకవంటూ తొలగించిన గంటలను, బంగారు తాపడం చేయించిన నందిని మీడియా ముందు ప్రదర్శించారు. బొజ్జల సుధీర్ రెడ్డికి శ్రీకాళహస్తీశ్వరాలయంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, మరలా నాలుక కరుచుకోవడం అలవాటుగా మారిందన్నారు. గతంలో ప్రసన్న వరదరాజుల స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా స్వామివారి మూలవిరాటును తొలగించే క్రమంలో విగ్రహం కింద లంకె బిందెలు దొరికాయనీ, వాటిని ఎమ్మెల్యే అమ్ముకున్నాడంటూ ఆరోపించిన సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. మళ్లీ ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న సంగతిని గుర్తు చేశారు. ప్రతిపక్ష నేతగా సుధీర్ రెడ్డి రాజకీయాలు చేయాలనీ, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ, ఆలయంపై అబాండాలు వేసి తన మనగడను కాపాడుకోవడం కోసం తాపత్రయపడడం సిగ్గుచేటు అన్నారు. ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

పవిత్రతను కాపాడే వారికే ఓటు వేయండి

నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పవిత్రతను కాపాడే నాయకుడికే రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓట్లేయాలని తెలుగు ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు తేజస్విని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్వీఎస్ కల్యాణ మండపంలో ఆదివారం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ప్రొఫెషనల్స్ మీట్ ది లీడర్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తిని అపవిత్రం చేశారనీ, వచ్చే ఎన్నికల్లో ప్రొఫెషనల్స్ ఎవరు ఆయనకు ఓటేయొద్దని పిలుపునిచ్చారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గన్ని ఆధ్యాత్మిక పట్టణంగా తీర్చిదిద్దిందీ, లా అండ్ ఆర్డర్ సక్రమంగా అమలు చేసింది బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అనీ, తనకు అవకాశం ఇస్తే బొజ్జల పేరు నిలబెడతామని హామీ ఇచ్చారు.

26న కుప్పంకు సిఎం రాక

ముందస్తు భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి- తిరుపతి టౌన్, రేణిగుంట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఈనెల 26వ తేదీన చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయం రానున్నారని, సీఎం పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్, ఎస్పి మలిక గర్గ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ముందస్తు భద్రత లైజన్ భాగంగా ఆదివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా సంయుక్త కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి సంబంధిత అధికారులతో సిఎం పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి 26న ఉదయం 9.35 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి 9.45 గంటలకు చిత్తూరు జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొనటానికి హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్లనున్నారని తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 3.10 గంటలకు గన్నవరం తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్‌సేఫ్టీ తదితరాల ఏర్పాటుపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ట్రైనీ ఎస్పీ పాటిల్ దేవ్‌రాజ్ మనీష్, ఆర్డీవో శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, ఏఎస్పీలు కులశేఖర్, శ్రీనివాస రావు, డిఎంహెచ్ఓ శ్రీహరి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవిప్రభు, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఎయిర్‌పోర్టు అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో..

ముగిసిన ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలు

హాజరు 82.99 శాతం: జెసి శుభం బన్సల్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఆదివారం ఉదయం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ముగిసాయని తిరుపతి జిల్లా జెసి శుభం బన్సల్ తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రూప్- 2 పరీక్షలు జిల్లాలో 61 పరీక్షా కేంద్రాలలో నిర్వహించడం జరిగిందన్నారు. 27,921 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 23171 మంది 82.99 శాతం హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, ఓఆర్ఎస్ మెడికల్ కిట్‌తో పాటు ఒక ఏఎన్ఎం ఏర్పాటు తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఏపీపీఎస్సీ నిబంధనల మేరకు అన్ని విధాలా పకడ్బందీగా చర్యలు చేపట్టి పరీక్షలు నిర్వహించామని, అన్ని శాఖలు సమన్వయంతో పరీక్షల నిర్వహణ విజయవంతమైందని తెలిపారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ఐ

గూడూరు పట్టణంలో ఐదు కేంద్రాలలో ఆదివారం ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షలు జరిగాయి. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను గూడూరు ఎమ్మార్వో కరుణకుమార్, డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పరిశీలించారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ఆదిశంకర కాలేజీలో నిర్వహిస్తున్న గ్రూప్- 2 పరీక్షా కేంద్రాలను గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ ఆదివారం తనిఖీ చేశారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్టంగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

కళ్యాణ కట్ట క్షురకులకు జీతాలు పెంచాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: కళ్యాణ కట్టలో పనిచేస్తున్న క్షురకులకు జీతాలు పెంచాలని, తొలగించిన తొమ్మిది మందిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఆదివారం యశోదనగర్‌లోని సిఐటియు కార్యాలయంలో క్షౌర వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.గంగులప్పా అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ తొలగించిన తొమ్మిది మందిని విధుల్లోకి తీసుకొని వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అలాగే జీతాలు పెంచి, బ్రహ్మోత్సవ బహుమానం, లడ్డు, వడ సౌకర్యాలు కల్పించాలన్నారు. టిటిడి పాలకమండలి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కళ్యాణకట్ట క్షురకులకు న్యాయం చేయాలని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఐక్యంగా పోరాటాల ద్వారానే సమ్యలు పరిష్కరిచకోవాలని, హక్కులు సాధించుకోవాలని అన్నారు. కళ్యాణ కట్ట ద్వారా వచ్చే ఆదాయాన్ని కళ్యాణకట్టలో పనిచేస్తున్న క్షురకుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. 26వ తేదీ సోమవారం జరిగే పాలకమండలి సమావేశంలో జీతాలు పెంపుపై నిర్ణయం చేయాలని కోరారు. నాయి బ్రాహ్మణ సేవసంఘం రాష్ట్ర కార్యదర్శి పలమనేరు యుగంధర్ మాట్లాడుతూ కొంతమంది అధికారదాహంతో కులవృత్తికి అన్యాయం చేస్తున్నారని తప్పు పట్టారు. న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని అన్నారు. సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం, మునిరాజా, రఘు, పార్థసారధి రెడ్డి, ఆర్.లక్ష్మి , ఎం.జయంతి, శ్రీహరి, ప్రసాద్, రెడ్డప్ప, నరేంద్ర, వెంకటేశు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు.. నైపుణ్య శిక్షణకే ప్రాధాన్యం

ఇంటర్వ్యూ

తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్.లోకనాధం

ప్రజాశక్తి- తిరుపతి

నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్.లోకనాథం తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా యువత ఉపాధి మార్గాలు అందిపుచ్చుకునేలా శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. నిరుద్యోగ యువతపై ప్రత్యేక శ్రద్ధ వహించి నైపుణ్యం పెంపొందించడం వృత్తివిద్యా కోర్సులో ఉచితంగా శిక్షణ కొనసాగుతుందన్నారు. ఈనెల 27న తిరుపతిలో యువతకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. జాబ్ నిరుద్యోగ యువత జాబ్ మేళాలో యువత పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో లోకనాథం పేర్కొన్నారు.

ప్రజాశక్తి: నిరుద్యోగ యువతకు ఎలాంటి శిక్షణ ఇస్తున్నారు?

జిల్లా అధికారి: డిగ్రీ చదువుతున్న యువతకు వ్యవహార శైలి, కమ్యూనికేషన్ స్కిల్స్, సమయ పాలన, అర్థమెటిక్, రీజనింగ్, కంప్యూటర్ డేటా ఎంట్రీ, అకౌంటెంట్, ఎగ్జిక్యూటివ్, ఎలక్ట్రానిక్స్, డ్రైవింగ్ - పోస్టులకు ఉపయోగపడే శిక్షణ ఇస్తున్నాం. మహిళలకు కుట్టు, అల్లికలు, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు, తదితర ఉపాధి మార్గాలపై శిక్షణ ఇస్తాం.

ప్రజాశక్తి: శిక్షణ ఎక్కడ ఇస్తారు? ఎవర్ని సంప్రదించాలి?

జిల్లా అధికారి: జిల్లాలో మొత్తం ఏడు నియోజకవర్గాల్లో ఏడు స్కిల్ హబ్ సెంటర్లు నెలకొల్పింది. తిరుపతిలో త్వరలోనే స్కిల్ వర్సిటీ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఏర్పేడు మండలం కోబాక గ్రామం వద్ద ఏపీ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం సుమారు 50 ఎకరాలను సేకరించారు. త్వరలోనే పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రీషన్ స్కిల్ కళాశా లలో స్వల్ప కాలిక హోటల్ మేనేజ్ మెంట్ కోర్సులు, నేషనల్ ఆకాదమీ ఆఫ్ కన్స్ట్రక్షన్లో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ సెంటర్లలో ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, టైలరింగ్, నిర్మాణ రంగానికి సంబంధించిన కోర్సులలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నారు.

ప్రజాశక్తి: ఎంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించారు? వారు ఎంత జీతం తీసుకుంటున్నారు?

జిల్లా అధికారి: ప్రస్తుతం ఆయా సెంటర్లలో సుమారు 5వేల మందికి పైగా పలు కోర్సు లలో శిక్షణ తీసుకుని ఉద్యోగావకాశాలను పొందారు. ఎస్వీ పాలిటెక్నిక్ ప్రభుత్వ ఐటిఐలోని స్కిల్ హబ్ సెంటర్లలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో యువతీ యువకులకు శిక్షణ ఇస్తున్నాము. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ సెంటర్లలో ఇంటర్మీడియట్ కనీస అర్హతగా డొమెస్టిక్ డేటా ఎం ట్రీ ఆపరేటర్ కోర్సులో శిక్షణ ఇస్తున్నారు. ఉపాధే లక్ష్యంగా డిగ్రీ పూర్తి చేసిన యువత సైతం కోర్సులలో శిక్షణ పొందుతున్నారు. ఇందులో కంప్యూటర్ వినియోగం, ఎంఎస్ ఆఫీస్, ఇంగ్లీష్, తెలుగు టైపింగ్లో శిక్షణ ఇస్తున్నారు. మూడు నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫి కెట్ అందిస్తున్నారు. అనంతరం ప్రభుత్వ అనుబంధ, ప్రైవేటు సంస్థలలో ఉపాధి కల్పిస్తున్నారు. మరికొంత మంది అభ్యర్థులు పేరొందిన ఎంఎన్‌సి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. రూ.12వేలు నుంచి రూ.18వేల వరకు ప్రారంభ వేతనం అందుకుంటున్నారు. నైపుణ్యం, సీనియారిటీని ఆధారంగా వేతనాలు మరింత పెరిగే అవకాశముటుంది. ప్రస్తుతం ఈ కోర్సుకు మంచి డిమాండ్ ఉంది.

ప్రజాశక్తి: శిక్షణ ఎవరు, ఎలా ఇస్తారు?

జిల్లా అధికారి: జిల్లాలో టెక్నికల్ ట్రైనర్ దరఖాస్తులు పరిశీలించి ఆయా రంగాలకు సంబంధించి రాష్ట్ర ట్రైనింగ్ సెంటర్‌కు సమాచారం అందజేస్తారు. రాష్ట్ర సెంటర్ నుండి ట్రైనర్లు వచ్చి తరగతులు నిర్వహిస్తారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల యాజమాన్యం సైతం తమను సంప్రదిస్తే ట్రైనర్లు కొన్ని రోజులపాటు కళాశాలలో ఉండి ఉపాధి రంగాలపై శిక్షణ ఇస్తాం..

ప్రజాశక్తి: తిరుపతిలో ఈనెల 27న జాబ్ మేళా నిర్వహించనున్నారు కదా? దాని వివరాలేంటి?

జిల్లా అధికారి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 27.2.2024 మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఎస్‌విసిసి డిగ్రీ కళాశాల, తిరుపతిలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమో లేదా ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన యువతీ యువకులకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నాం. ఇందులో జస్ట్ డయల్, అపోలో ఫార్మసీ, డిక్సన్, ముత్తూట్ ఫైనాన్స్, ఇస్కాన్,బిగ్ సి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

మరిన్ని వివరములకు 91775 08279, 80749 19939 నంబర్లను అభ్యర్థులు సంప్రదించాలి. ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

ధిక్కరించి.. హెచ్చరిక బోర్డు తొలగించి

- పేదల ప్లాట్లుపై కన్నేసిన అక్రమార్కులు
- దర్జాగా ఆక్రమించుకొని విక్రయించేందుకు యత్నం
- ప్రజాశక్తిలో వరుస కథనాలతో బోర్డుల ఏర్పాటు
- మళ్లీ హెచ్చరిక బోర్డులు తొలగించి ఆక్రమణ
- పట్టించుకోని అధికారులు

ఆక్రమిత ప్రభుత్వ స్థలాల్లో బోర్డులు ఏర్పాటు

ప్రభుత్వ స్థలంలో బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ అధికారులు

గతంలో ప్రచురించిన వార్తా కథనం

ప్రజాశక్తి-చిట్టమూరు: నిరుపేద ఎస్టీలకు ఇచ్చిన ప్లాట్లు అవన్నీ.. 12కుటుంబాలకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున 1990లో ప్రభుత్వం స్థలాలు కేటాయించింది. పరిస్థితులు బాగోలేకనో.. అనివార్య కారణాలతో వాళ్లు అక్కడ వారు ఇండ్లు నిర్మించుకోలేదు. ఖాళీ స్థలం కనిపించడంతో అదే గ్రామానికి చెందిన ఇద్దరు ఆ స్థలంపై కన్నేశారు. ఒక వ్యక్తి 8ప్లాట్లు స్థలాన్ని ఆక్రమించుకొని ఒక ప్లాటులో ఇళ్లు నిర్మించుకున్నారు. మరో 7ప్లాట్లు అమ్మకానికి సిద్ధమయ్యారు.

వరుస కథనాలు

పేదలకు కేటాయించిన 12ప్లాట్లులో అక్రమార్కులు చేరి అమ్మకానికి ప్రయత్నిస్తున్నారంటూ వచ్చిన సమాచారంతో ప్రజాశక్తిలో వరుస కథనాలు వెలువడ్డాయి. దర్జాగా ఆక్రమించుకొని ప్రభుత్వ భూమికి ఎసరు పెట్టడంపై అప్పట్లో స్థానికుల నుంచి అధికారులకు వరుస ఫిర్యాదులు వెళ్లాయి. స్పందించి అప్పటి తహశీల్దార్ రవికుమార్ అక్కడ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి స్వాదీనం చేసుకున్నారు. ఆ తహశీల్దార్ బదిలీ కావడంతో మళ్లీ బోర్డులు తొలగించిన అక్రమార్కులు యథేచ్ఛగా ఆ స్థలాన్ని తమ ఆదీనంలోకి తీసుకున్నారు. మళ్లీ స్థానికుల ఫిర్యాదుతో వరుస కథనాలు వెలువడ్డాయి. ఆ తరువాత వచ్చిన తహశీల్దార్ మునిలక్ష్మీ మళ్లీ అక్రమిత భూమిలో బోర్డులు ఏర్పాటు చేయించారు. అవి గాలీవానకు తొలగిపోవడంతో ఆ తరువాత వచ్చిన ఫిర్యాదులతో తరువాత తహశీల్దార్ విజయలక్ష్మి పర్మినెంట్ బోర్డును ఆ స్థలంలో ఏర్పాటు చేయించారు.



గడ్డితో నింపిన ప్లాటు స్థలం

ధిక్కరించి.. బోర్డుల తొలగింపు..

అధికారుల చర్యలను ధిక్కరించి అక్రమార్కులు పలుమార్లు బోర్డులు తొలగించి ఆ ప్లాట్లు స్థలాన్ని తమ ఆదీనంలోకి తీసుకుంటున్నారు. పర్మినెంట్‌గా ఏర్పాటు చేసిన బోర్డులను సైతం తొలగించి ఆ స్థలంలో వారి కార్యకలాపాలు సాగిస్తున్నారు. గడ్డివామి ఆ స్థలంలో ఏర్పాటు చేసి మరోసారి ఆ స్థలాన్ని తమ ఆదీనంలోకి తీసుకున్నారు. పైగా ఏర్పాటు చేసిన బోర్డును అక్కడి నుంచి పెకలించేశారు. అధికారులు కఠిన చర్యలు లేకపోవడం వల్లే పేదల స్థలంలో అక్రమార్కులు కాలు మోపి రెచ్చిపోతున్నారని స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గిరిజనుల స్థలాలను ఆక్రమించిన భూకబ్జాదారులపై రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు చేపట్టి పోలీస్ కేసు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వ్యక్తిత్వ వికాసంపై ఖైదీలకు శిక్షణ

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 1083వ కార్యక్రమంగా తిరుపతి సబ్ జైల్‌లో 'మీ జీవితాన్ని పునః ప్రారంభించండి' అనే అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకులు కె.ఎస్.వాసుచే శిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీహరి, స్విమ్స్ ఫిషియోథెరఫీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, మహిళా విశ్వవిద్యాలయం న్యాయవిభాగాధిపతి డాక్టర్ మాధురి పరదేసి, ప్రముఖ సంఘసేవకురాలు తులసి నెహ్రు, తిరుపతి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ హాజరయ్యారు. తిరుపతి సబ్‌జైల్ సూపరింటెండెంట్ గురుశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ జీవిత లక్షాన్ని తెలియచేసే ఇటువంటి శిక్షణా తరగతులు సబ్‌జైల్‌లో నిర్వహించడం చాలా గొప్ప ఆలోచన అని, అధ్యక్ష, కార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్‌లను, వారి సభ్యులను ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు అభినందించారు. మహిళా విశ్వవిద్యాలయం న్యాయవిభాగాధిపతి డాక్టర్ మాధురి పరదేసి మాట్లాడుతూ క్షణికావేశంలో మనం చేసే తప్పు మన కుటుంబ సభ్యులందరిని సంఘంలో తలదించుకొనేటట్లు చేస్తుందని, కావున ప్రతి ఒక్కరు నీతి నిజాయతితో కుటుంబ సభ్యుల పట్ల భాద్యత ఆలోచించి గౌరవప్రదమైన జీవితాన్ని పున ప్రారంభించాలని అన్నారు. స్విమ్స్ ఫీషియోథెరఫీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ మన సమాజంలో ఇప్పటికీ కొనసాగుతున్న పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక అసమానతలు కొన్ని నేరాలకు కారణం అవుతున్నాయని, వాటిని క్రమశిక్షణతో ఎదుర్కొన్నప్పుడు ప్రతి సమస్యకు పరిష్కారం కనిపిస్తుందని, యోగ, ధ్యానం వంటి సాధనాలు ఉన్నతంగా ఆలోచించడానికి సహాయపడతాయని సూచించారు. అనంతరం తిరుపతి సిటీ ఛాంబర్ వ్యవస్థాపకులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్‌లు ఖైదీలకు పుస్తకాలను, స్వీట్స్‌ను అందించేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ చైర్మన్లు పూసల కరుణానిధి, ప్రొపెసర స్టాన్లీ జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో శ్రీహరి

రాష్ట్రంలో అగ్రగామిగా తిరుపతి ప్రెస్ క్లబ్

- ప్రెస్‌క్లబ్ డైరీ ఆవిష్కరణలో ఎమ్మెల్యే భూమన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రంలోని ప్రెస్‌క్లబ్‌లన్నింటిలో తిరుపతి ప్రెస్‌క్లబ్ అగ్రగామిగా విరాజిల్లుతోందని తిరుపతి ఎమ్మెల్యే, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్ కార్యవర్గం రూపొందించిన 2024 డైరీని మేయర్ డాక్టర్ ఆర్.శిరీష, ఎంపీ గురుమూర్తితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయులకు వేదికగా ఉన్న ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి టిటిడి తగిన సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రెస్‌క్లబ్ కార్యదర్శి బాలచంద్ర మాట్లాడుతూ 30సంవత్సరాలుగా తిరుపతి ప్రెస్‌క్లబ్ ఎంతగానో సేవలు అందిస్తోందన్నారు. అనంతరం అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి భూమనను శాలువాతో సత్కరించారు. ఎంపీ గురుమూర్తి, మేయర్ శిరీష పాత్రికేయులకు 2024డైరీలను అందించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కోశాధికారి శ్రీకాంత్, సీనియర్ జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు అవసరం: రవినాయుడు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రబాబు మళ్లీ తిరిగి సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు అన్నారు. ఆదివారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. 'మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్' అనే నినాదంతో రాష్ట్రమంతటా ఓటర్లను చైతన్య పరుస్తున్నట్లు చెప్పారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకొచ్చింది చంద్రబాబు మాత్రమేనని, దీనిపై కాదంటున్న వైసీపీ నాయకులు చర్చకు రావాలని సవాల్ విసిరారు. తిరుపతి విమానాశ్రయం వద్ద 29కంపెనీలు, ఏపీఎస్ఎస్‌డీసీని తీసుకొచ్చారన్నారు. వైసీపీ పాలనలో పరిశ్రమలు రాక నిరుద్యోగులు పక్కరాష్ట్రాలకు వలసలు పోవాల్సి వస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలుగెత్తి చూపుతున్న మీడియాపై దాడులకు పాల్పడుతూ వైసీపీ ప్రభుత్వం మీడియా గొంతునొక్కే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో మహేష్‌యాదవ్, హేమంత్, వాసు, సందీప్, సంతోష్, దిలీప్ పాల్గొన్నారు.

విక్టరీ తథ్యం: గాలి భాను

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: సూపర్ సిక్స్ పథకాలతో టీడీపీ–జనసేన విక్టరీ తథ్యం అని టీడీపీ నగరి నియోజకవర్గ అభ్యర్థి గాలి భానుప్రకాష్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని 3, 4వ వార్డుల్లో 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ వారు అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జీవరత్నంనాయుడు, ధనపాల్, మాధవయ్య, కేశవచారి, గణేష్, షణ్ముగంరెడ్డి, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ఆలత్తూరులో టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కన్నయ్యానాయుడు, మండల కన్వీనర్ సుధాకర్‌నాయుడులు 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బాబు, గురవయ్య, మోహన్‌రెడ్డి, విజయ్, సురేష్, వెంకీ, మనోహర్ పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరుటౌన్: పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్ ఆడిటోరియంలో సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం, గున్నం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు. సంఘ సభ్యులు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో తమ సంఘం ఆధ్వర్యంలో ప్రతినెల పేదవారికి నిత్యవసర సరుకులు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివా సులురెడ్డి, మధుసూధన్‌రెడ్డి, ప్రజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-గూడూరుటౌన్: చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ట్రస్ట్ ఏవో కృష్ణ తెలిపారు. పట్టణంలోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన శిబిరంలో వైద్యులు కంటి పరీక్షలు చేశారు. కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ట్రస్ట్ ఏవో తెలిపారు.

ఘనంగా ఆర్‌సీపీజీ వార్షికోత్సవం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆర్‌సీపీ గురుకులంలో ఆదివారం ఆ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు సాంస్కృతిక కళా ప్రదర్శనలతో ఆహూతులను ఉర్రూతలూగించారు. స్థానిక ఎమ్మెల్యే కుమార్తె పవిత్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆటపాటల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల అధినేత ఢిల్లీబాబు, కరస్పాండెంట్ సుప్రజ పాల్గొన్నారు.

షర్మిల సభను విజయవంతం చేద్దాం: చింతామోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మార్చి 1న కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ ఎంపీ చింతామోహన్ దిశా నిర్దేశం చేశారు. ఆదివారం గాంధీభవన్ ప్రాంగణంలో పార్టీ శ్రేణులతో కలిసి సభ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. షర్మిల సభకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక రాష్ట్రం నుండి ప్రజా ప్రతినిధులు పాల్గొననున్న నేపథ్యంలో సభ విజయవంతానికి అవసరమైన అన్ని ఏర్పాట్లపై అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు భాస్కర్, పట్టణ అధ్యక్షులు గోపి, ఏపీసిసి ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, ఏపీసిసి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, పార్టీ కేడర్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్లమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు గణేష్ తల్లి ఎల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మంత్రి రోజా సోదరుడు రాంప్రసాద్‌రెడ్డి పుత్తూరుకు చెరుకొని ఎల్లమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ హరి, తదితర నాయకులు ఉన్నారు.

క్రీడలతోనే యువతకు మానసిక ఉల్లాసం: సర్పంచ్

ప్రజాశక్తి-రేణిగుంట: రైల్వే క్రీడా మైదానంలో ఆదివారం చిత్తూరు నెహ్రూ యువ కేంద్రం ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలోనీ ఆషా అధ్యక్షుడు జూలియన్ రాజు పరిరక్షణలో వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ నగేషం ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టోర్నమెంట్ను ప్రారంభించారు. అనంతరం ప్రారంభమైన మ్యాచ్‌లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. విజేతలకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్‌బాబు, మధు, రాజేంద్ర, రవి జావిద్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం: రామ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-వెంకటగిరిరూరల్: రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దామని నాయకులు, కార్యకర్తలకు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వెంకటగిరిలో పార్టీ కేడర్‌తో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులురెడ్డి, సదానందరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైభవంగా తోటోత్సవం

ప్రజాశక్తి-రామచంద్రాపురం: తిరుపతి రూరల్ మండలం కూపుచంద్రపేటలో శ్రీ కోదండ రాముని తోటోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం 6గంటలకు తిరుపతిలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయం నుండి శ్రీ సీతా లక్ష్మణ సమేత రాముని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కుపుచంద్రపేటకు తీసుకొచ్చారు. ఉదయం 11గంటలకు ఉత్సవ విగ్రహాలను పీఠంపై అధిష్టింపజేసి అర్చకులు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్రామయ్య, స్థానిక సర్పంచ్ పిపాసి, తులసి రామిరెడ్డి, సుబ్బరామయ్య, టిటిడి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండల కేంద్రంలోని 121/1 సర్వేనెంబర్‌లోని ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించారని ఆదివారం గ్రామ సర్పంచి దట్టం అంజలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె మాట్లాడుతూ రూ.కోట్లు విలువ చేసే భూమిని భూ కబ్జాదారులు కబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. ఈ భూమిపై ఇప్పటికే హైకోర్టు నుంచి ఉత్తరవులు ఉన్న ఆ ఉత్తర్వులను బేకాతయారు చేసి ఆక్రమిస్తుంటే అధికారులు చూద్దాం అన్యాయంగా ఉందని తెలిపారు. గ్రామ ప్రథమ పౌరురాలుగా ప్రభుత్వ భూమిని ఆక్రమించోదని పలుమార్లు చెప్పిన ఆక్రమిస్తున్నారు అని తెలిపారు. ప్రభుత్వ భవనం నిర్మించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.

అక్కుపల్లి వెంకటసుబ్బయ్య సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తిరూరల్: మండలంలోని వాగువేడు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు అక్కుపల్లి సుబ్బయ్యయాదవ్ సేవలు చిరస్మరణీయం అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వాగువేడు గ్రామంలో సుబ్బయ్య మనవడు అక్కుపల్లి మహేష్‌యాదవ్, సుబ్బయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పాల్గొని ఆయన చేతుల మీదగా స్వాతంత్ర సమరయోధులు వెంకట సుబ్బయ్యయాదవ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా సచివాలయం ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలను కూడా ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, బానుమూర్తియాదవ్, నాగోలు శ్రీనివాసులురెడ్డి, కిషోర్‌రెడ్డి, రమణయ్యయాదవ్, వాసుదేవరెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుయా ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్‌కు

వర్చువల్‌గా శంఖుస్థాపన చేసిన ప్రధాని

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతి రొయ్య ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాకును దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిలోఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద దేశంలోని పలు క్రిటికల్ కేర్ బ్లాక్ (సీసీబీ)లకు వర్చువల్ విధానంలో శంఖుస్థాపన గుజరాత్ రాజకోట్ నుండి నిర్వహించగా అందులో తిరుపతి జిల్లాలోని ఎస్వీ మెడికల్ కళాశాల అనుబంధ రుయా ఆస్పత్రి ప్రాంగణంలో రూ. 23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌కు శంఖుస్థాపన శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, జెసి శుభం బన్సల్, స్విమ్స్ డైరెక్టర్, విసి ఆర్‌వి కుమార్, డిఎంహెచ్‌ఓ శ్రీహరి, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవిప్రభు సంబంధిత అధికారులు హాజరయ్యారు. స్థానిక ఎస్వీ మెడికల్ కళాశాల భువన విజయం ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని వర్చువల్ పద్ధతులు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కేర్ ప్రాజెక్ట్ కింద నేడు దేశంలోని ఐదు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ కళాశాలలను జాతికి అంకితం చేయడం, 200కు పైగా హెల్త్ క్రిటికల్ కేర్ బ్లాక్‌లు సుమారు రూ.11700 కోట్ల పై చిలుకుతో 23 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మెడికల్ సర్వీసులు అందించేందుకు పలు ఆసుపత్రులను బలోపేతం చేయడం కొరకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భారత ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా అనేక చర్యలు చేపట్టి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. విసి ప్రత్యక్ష ప్రసారం అనంతరం ఉపముఖ్యమంత్రి, ఎంపీ, జెసి సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాక్ శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యానికి పెద్దపీట వేశారని, నేడు శంఖుస్థాపన చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా శ్వాస సంబంధిత, తదితర క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సర్వీసులు అందించడానికి ఎంతగానో ఉపయోగకరం అని తెలిపారు. జిల్లా ప్రసూతి అధికారి పార్థ సారథి, జిల్లా టీబీ నియంత్రణ అధికారిని అరుణ సులోచన దేవి, డిపిఎంఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం(చంద్రగిరి): పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి చంద్రగిరి ఫ్లైఓవర్ బ్రిడ్జికి సమీపంలోని ఓ పెట్రోల్ బంక్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం డోర్నగంబాల పంచాయితీ నాగలచెరువు ఎస్టీ కాలనీకి చెందిన మర్రి వినోద్ (29) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శనివారం తన డ్రైవింగ్ విధులను ముగించుకుని చంద్రగిరి నుండి నాగలచెరువుకు నడక మార్గంలో నాగాలమ్మ ఆలయం పక్క సర్వీసు రోడ్‌లో వెళ్లాల్సిన వినోద్ కుడిపక్క అగరాలకు వెళ్లే సర్వీస్ రోడ్డులో బయలుదేరాడు. బయలుదేరి వెళుతూ పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారి దాటుతుండగా రాత్రి 6:30గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో వినోద్‌కు తల కాలుకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. స్థానికులు 108సాయంతో చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతిరుయాకి తరలించారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. తిరుపతి వైద్య కళాశాలలో శవ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆదివారం పోలీసులు తెలిపారు. కాగా మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. కుటుంబ ప్రధాన సంపాదనాపరుడు చనిపోవడంతో ఆ కుటుంబం వీధిపాలయ్యింది. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు.

అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి-గూడూరుటౌన్: పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో మద్యం బాటిళ్లు కల్గిన వ్యక్తిని అరెస్ట్ చేసనట్లు ఎస్ఐ కొండప్పనాయుడు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా టి.పి గూడూరుకు చెందిన గుండాల నాగేంద్ర వద్ద బెంగుళూరుకి చెందిన 48టిన్ బీర్లను స్వాదీనం చేసుకొని, కేసు నమోదు చేశామన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో షాపు దగ్ధం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెప్పులు షాపు దగ్ధమైన సంఘటన ఆదివారం నగరంలోని వివి మహల్ రోడ్డులో చోటుచేసుకుంది. పోలీసుల కథలు మేరకు.. వివి మహల్ రోడ్‌లోని నోవా కలెక్షన్స్ చెప్పుల షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం సాయంత్రం మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో సాపు యజమాని కుటుంబం ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఇంటిలో ఉన్న రెండు సిలిండర్లు ఈ మంటలకు పేరడంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. ఎట్టికెలకు అజ్ఞాపక సిబ్బంది మంటలు అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో రూ.30లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు ప్రమాదంలో 20మందికి గాయాలు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: ప్రైవేటు బస్సు ప్రమాదంలో 20మంది గాయాలపాలైన సంఘటన ఆదివారం వడమాలపేట మండలం బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. స్థానికులు కథనం మేరకు.. వడమాలపేట బ్రిడ్జి వద్ద ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న బ్రిడ్జి గోడను ఢీకొంది. దీంతో 20మందికి గాయాలైయ్యాయి. వారిని స్థానికులు పుత్తూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం మరికొందరిని తిరుపతి రుయాకు తరలించారు.

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-తిరుపతి సిటీ, యర్రావారిపాళ్యం: ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన ఆదివారం తిరుపతి సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు శ్రీనివాసమంగాపురం సమీపంలోనే కాలూరు రహదారిలో నారాయణ హైస్కూల్ సమీపంలో ఓ వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు అతికిరాతంగా హత్యచేశారు. మృతుడు ఎర్రవారిపాలెం మండలం, నెరబైలు పంచాయతీ, పులిబోనుపల్లెకు చెందిన కానాల చంద్రశేఖర్‌రెడ్డి(42)గా పోలీసులు గుర్తించారు. ఆస్తి విషయాలపై అన్నలదమ్ముల మధ్య గొడవలు ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు చంద్రశేఖర్‌రెడ్డి తన కుమారులు నారాయణ కళాశాలలో చదువుతుండగా వారికోసం తిరుపతికి ఆదివారం వచ్చాడు. ఈ విషయం ముందుగానే తెలుసుకున్న దుండగులు, అతన్ని అటకాయించి అతి దారుణంగా నరికారు. కొన ఊపిరితో ఉన్న అతన్ని స్థానికులు గుర్తించి తిరుపతిరుయా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. సిఐ తమీమ్ అహ్మద్ హత్య జరిగిన ప్రాంతానికి చేరుకుని విచారణ చేపట్టారు.

పరుష పందేలలో అపశృతి

- ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-రామచంద్రాపురం: చంద్రగిరిలో జరిగిన పరుష పందేలలో అపశృతి చోటుచేసుకుంది. చంద్రగిరి మండలం సూరావారిపల్లెలో ఆదివారం పోలీసుల ఆంక్షలు లెక్క చేయకుండా స్థానికులు పశువుల పండుగ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి కోడెగిత్తలు భారీగా వచ్చాయి. పోటీలు ప్రారంభంలో పశువులను గుంపులను డప్పులు, టపాకాయలు పేల్చి బెదిరిస్తూ ఉరకలు పెట్టించారు. కోడిగిత్తలను పట్టుకునేందుకు యువకులు ముందుకొచ్చారు. ఓ కోడిగిత్త నడుంపల్లి ఎస్సీ కాలనీకి చెందిన వెంకటముని(60)ని ఢీకొనడంతో కిందపడి స్పృహ కోల్పోయాడు. ప్రేక్షకులు వెంటనే వెంకటమునికి వైద్య సేవలు అందించడం కోసం 108కు సమాచారం ఇచ్చారు. 108సిబ్బంది ప్రథమ చికిత్స చేసి చంద్రగిరి వైద్యశాలలకు తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు వెంకటముని మృతి చెందినట్లు తెలిపారు. అలాగే పచ్చికాపలం నుండి చంద్రగిరిలో జరిగే పరుష పందేలలో ఒక కోడెగిత్తను వాహనంలో తీసుకొచ్చారు. ఆ కోడెగిత్త జనాలను చూసి భయపడి జనాలపైకి దూరింది. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్య నిమిత్త తిరుపతికి తరలించారు. పాల్గొనేందుకు ఈ విషయంపై చంద్రగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామయ్యను వివరణ కోరగా పోలీసులు అనుమతులు లేకుండా చంద్రగిరి సర్కిల్ పరిధిలో సురావారిపల్లి, చంద్రగిరిలో పరుస పందేలు నిర్వహించడంతో నిర్వాహకులకు ముందస్తుగా నోటీసులు అందజేశామని తెలిపారు. మృతి చెందిన వెంకటముని బంధువులు ఫిర్యాదులు ఇస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

చోరీల కలకలం

- ఆరు దుకాణాల్లో రూ.1.50లక్షలు అపహరణ
- కోటలో ఉలిక్కిపడ్డ వ్యాపారస్తులు

ప్రజాశక్తి-కోట: పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రధాన మార్గంలోని దుకాణాల్లో చోరీలు జరిగాయి. శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు 5దుకాణాల్లోకి చొరబడారు. ఆది వారం ఈ విషయాన్ని వ్యాపారస్తులు మీడియాకు తెలిపారు. వరుసగా 5దుకాణాల్లో సుమారు రూ.1.50లక్షలు చోరీకి గురైనట్లు చెప్పారు. అం దులో ప్రధాన ఆర్అండ్‌బి రహదారి ప్రక్కనే ఉన్న కానిపాకం వినాయక పండ్ల దుకాణంలో రూ.70 వేలు, శ్యాంసుందర పురంలో ఒక ఇంటిలో రూ.60 వేలు, టీ దుకాణం, టిఫిన్ సెంటర్, ఫ్రూట్స్‌షాప్‌లో చోరీకి పాల్పడ్డారు. తలుపులు బద్దలుకొట్టి, సీసీ కెమె రాలు ధ్వంసం చేసినట్లు గుర్తించారు. దుకా ణాదార్ల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు కే సు దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం దుకాణాలను పరిశీలించి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్ఐ నాగబాబు తెలిపారు.

IN THE COURT OF HON'BLE 5TH ADDITIONAL DISTRICT JUDGE:: TIRUPATHI

I. A. NO: 325 OF 2023

OS NO. 272 OF 2016

BETWEEN :

Pasuparthy Shalini, W/O K. Srinivas Chatarjee Mylavarapu rep by GPA holder P.Jaya Ram , S/O P.Bala Ram, Hindu, Aged about 62 years, Business, …. Plaintiff

Vs

Vemula.Gangadhar Guptha, S/O. V.Venu Gopal Setty, Hindu, Aged about 60 years …Defendant

RESPONDENT / DEFENDANT

Vemula.Gangadhar Guptha, S/O. V.Venu Gopal Setty, Hindu, Aged about 60 years Business at No.83, T.K. street, Tirupathi, Residing at D.No.6-1-53, Varadaraja Nager, Tirupathi town and post, Chittoor Dist Ph no.9704300003

NOTICE TO RESPONDENT / DEFENDANT

Please take notice that petitioner/ plaintiff filed the above interlocutory application/petition against you for the relief mentioned in the petition and the above case is posted on **dt.07-03-2024 at 10-30 am**. you are here by called/informed that, treat this publication, as notice, to raise your objections if any either personally or through advocate, other wise the court will pass adverse orders in your absence.

G. RAJESH BABU, ML ADVOCATE, PH-94401-33217

IN THE COURT OF THE XIIth ADDITIONAL DISTRICT JUDGE :: SRIKALAHASTI

Execution Petition No. 154 / 2023

Arbitration Case No. 26 / 2021

Between :

M/s. Shriram Transport Finance Co Ltd, Srikalahasti rep. by its S.P.A Holder D. Malikarjuna Rao ..... Decree Holder

And

1. M. Gangadhram
2. M. Chenchu Murali

....Judgement deptors

ORDER XXI, RULE 54 NOTICE TO JDr No.2

To

M. Chenchu Murali, S/o Kuppaiah, Hindu, aged about 38 years, resident of D.No.108/68, Varadamuthulappan Street, Kothavalchavadi, Muthailpet, George Street, Presently residing at D.No.3-145, Kondamitta, Srikalahasti, Tirupati District.

Please take notice that the DHR filed the above E.P against you for realization of the award/decree amount and the above E.P is posted for your appearance before this Hon'ble court on 28-02-2024 at 10.30 a.m either in person or through counsel. In the event of your failure to appear as a foresaved the matter will be decided as ex-parte.

Hearing Date : 28-02-2024

(By order of the Court)

Time 10.30 A.M

Sri. Uppendra Reddy,

Advocate for Petitioner/Petitioner Advocates

ఎండుతున్న పంటలు.. మండుతున్న ఎండలు

- చెరువుల్లో నీరు లేక ఇబ్బందులు
- గుంతలు నుంచి ట్రాక్టర్లుతో తోడుతున్న నీళ్ళు
- పెట్టిన పెట్టుబడి రాదంటున్న రైతులు

ప్రజాశక్తి-బాలాయపల్లి: పంట చేతికందే సమయంలో పంట పొలాలు ఎండిపోవడంతో రైతుల గుండెలు పగులుతున్నాయి. చెరువులను నమ్ముకోని వరి పంటలు సాగు చేస్తున్న రైతులకు కష్టాలు తప్పడం లేదు. చెరువులో నీళ్ళ ఎండలు అధికం కావడంతో నీళ్ళు అడుగంటాయి. ఇక అరకొర నీళ్ళు పంట కాల్వల ద్వారా సరఫరా కాకపోవడంతో పంట చేతికి వచ్చే సమయంలో సాగునీరు కొరతతో ఎండిపోతుందని రైతులు అందిన కాడకల్లా అప్పులు చేస్తున్న సంఘటనలు మండలంలోని పిగిలాం కొత్తపాళెంలో లోకానాం ఉంది. సాగు నీళ్ళు పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో వరి పంటలు సాగు చేసిన రైతులకు పంట చేతికందే సమయానికి నీళ్ల అందక పంటలన్నీ ఎండిపోతున్నాయి. దీంతో ఏమి చేయాలో తెలియక రైతులు వరి పంటలను కాపాడుకునేందుకు ట్రాక్టర్లకు పంపు సెట్లు ఏర్పాటు చేసుకుని పంటను కాపాడుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

200ఎకరాలు పంట ఎండుతుంది

మండలంలోని పిగిలాం కొత్తపాళెం గ్రామ ఊరి చెరువు కింద 200వందల ఎకరాల భూమి ఉండగా, రైతులు వరి పంటలు సాగు చేశారు. వర్షాలు కురుస్తాయని రైతులు వరి సాగు చేశారు. తీర వర్షాలు కురవకపోవడంతో పెట్టుబడి అయిన వస్తుందని అందిన కాకి అప్పులు చేసి పంటలు కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మండలంలోని పిగిలాం కొత్తపాళెం గ్రామ చెరువుకు గంగ నీళ్ల ఇరిగేషన్ శాఖ అధికారులను కోరినా తెలిపారు. అయిన ఫలితం లేదని చెప్పారు. గంగ నుంచి సాగు నీరందేలా చూడాలనీ ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



గంగానీళ్లు ఇచ్చే ఆదుకోండి

చెరువు గంగ నీలి ఇచ్చి పంటలు కాపాడండి అయ్యా అంటూ మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గంగ నీళ్ల ఇవ్వకపోతే ఇప్పటివరకు పెట్టిన పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీర్ల అవుతుందని తెలిపారు.

కమలమ్మ, మహిళ రైతు, పిగిలాం కొత్తపాళెం

పట్టించుకునే వారు లేరు..

చెరువు నీళ్ళు నమ్ముకుని అప్పులు చేసి వరి పంట సాగు చేస్తున్నాం. ఎండలు అధికంగా ఉండడంతో చెరువులో నీళ్ల ఆవిరి అయిపోయాయి. పంటల కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్న పట్టించు కునే వారే లేరు.

పండుయ్య, రైతు, పిగిలాం కొత్తపాళెం

చేతులు ఎత్తి దండం పెడుతా..

సారు అందిని కాడ కల్లా అప్పులు చేసి పంటలు కాపాడేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాం అధికారులకు నాయకులకు దండం పెడతా గంగనీల్లి ఇచ్చి మా ప్రాణాలు కాపాడండి అంటూ రైతు కన్నీరు పెట్టుకున్నారు.

మునయ్య, రైతు, పిగిలాం కొత్తపాళెం